

అరుదైన యోగ రామాలయం

వల్లూరు మండలం పెద్దపుత్త లో యోగ రామాలయంగా ప్రసిద్ధి చెందింది. పురాతన మైనదిగా భావిస్తున్న ఈ ఆలయానికి 600 ఏళ్ల చరిత్ర ఉన్నట్లు తెలుస్తోంది. -8లో



దళారీ వల.. సర్టిఫికెట్లకు వెల

రిమ్స్‌లో కొన్ని నెలలుగా కూటమి ప్రభుత్వం పింఛన్ల వ్యవహారంలో దివ్యాంగుల సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగిస్తోంది. ఇందులో అవకతవకలు జరుగుతున్నాయి. -8లో

వాతావరణం

గరిష్టం/కనిష్టం
36.8/26.0

జిల్లాలో ఆదివారం 26.0 - 36.8 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 2.9 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.

-కడప అగ్రికల్చర్

న్యూస్‌రీల్

బదిలీ ప్రక్రియ పూర్తి

కడప ఎడ్యుకేషన్: ఉమ్మడి కడపజిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, బాషా పండితులకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు, సెకండరీ గ్రేడ్ టీచర్స్‌కు సంబంధించిన బదిలీ ప్రక్రియ మొత్తం పూర్తయింది. ఈ విషయాన్ని వైఎస్సార్‌జిల్లా డీఈఓ షేక్ షంషుద్దీన్ తెలిపారు.

నీట్‌లో మెరిసిన పల్లవి



మేరుగు పల్లవి

కడప ఎడ్యుకేషన్: నీట్-2025 ఫలితాల్లో కడపకు చెందిన మేరుగ పల్లవి జాతీయస్థాయిలో 743 కేటగిరి ర్యాంకు సాధించింది. పల్లవి 1 నుంచి 5 వరకు కడపలో ప్రైవేటు స్కూల్లో, 6 నుంచి 10వ తరగతి వరకు విద్యామందిర్‌లో చదివింది. ఇంటర్మీడియట్‌ను కడప నారాయణ జూనియర్ కళాశాలలో చదివింది. ఇంటర్‌లో 984 మార్కులు సాధించింది. ప్రతిభా పురస్కారాన్ని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతులు మీదుగా అందుకుంది. అలాగే ఈఏపీ సెట్ బైపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో 232 ర్యాంకు సాధించింది. నీట్-2025లో 743 కేటగిరి ర్యాంకును కైవసం చేసుకుంది. పల్లవి తల్లి లలిత(గృహిణి), తండ్రి రమేష్ కడప ప్రభుత్వ పురుషుల కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా పల్లవి మాట్లాడుతూ భవిషత్తులో న్యూరో సర్జన్‌గా చేరి పేద ప్రజలకు సేవ చేయాలనదే తమ జీవితాశయం అని అన్నారు.

20 నుంచి పాలిటెక్నిక్ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం


ప్రొద్దుటూరు కల్చరల్: పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమా కోర్సుల ప్రవేశాలకు ఈనెల 20వ తేదీ నుంచి కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జె.అశోక్‌బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిలింగ్‌కు సంబంధించిన ప్రాసెసింగ్ ఫీజును ఈనెల 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో చెల్లించాలని రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ వెల్లడించిందని ఆయన పేర్కొన్నారు. పాలిసెట్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఈనెల 21 నుంచి 28వ తేదీ వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 25 నుంచి 30వ తేదీ వరకు కోర్సులు, కళాశాలల ఎంపికకు వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. వెబ్ ఆప్షన్లను జూలై 1న మార్చుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు ఫీజు చెల్లించిన రశీదు, పాలిసెట్ హాల్ టికెట్, ర్యాంక్ కార్డు, పదో తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్, టీసీ, 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్ ఆధార్ కార్డు తీసుకుని రావాల్సి ఉంటుందని వివరించారు.

తల్లికి వందనం.. కోతలే..!

ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికి తల్లికి వందనం పథకం కింద ఏడాదికి రూ.15వేలు ఇస్తానంటూ గత ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. తీరా గద్దెనెక్కిన తర్వాత తొలి ఏడాది విజయవంతంగా ఎగ్గొట్టేశారు. పాలనకు రెండో ఏడాది ప్రారంభయ్యాక తొలిసారి అమల్లోకి తెచ్చిన తల్లికి వందనాన్ని నిబంధనల చట్రంలో ఇరికించారు. ఆచరణకొచ్చేసరికి కొర్రీలతో కోతలు పెట్టారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు కూటమిసర్కార్ తీరుపై ఆగ్రహిస్తున్నారు. ఎన్నికలప్పుడు ఒకలా..అధికారంలోకి వచ్చాక మరోలా మాట్లాడటం చంద్రబాబుకు కొత్తేమి కాదని విమర్శిస్తున్నారు.

అర్హులకు అన్యాయం..!

- నిబంధనలతో పథకానికి తూట్లు
- 300 యూనిట్ల విద్యుత్ వినియోగిస్తే అనర్హత
- వైఎస్సార్ జిల్లాలో 3.05 లక్షల మంది విద్యార్థులు
- 2.41 లక్షల మంది మాత్రమే అర్హులుగా తేల్చిన వైనం
- తక్కిన వారి పరిస్థితి అగమ్యగోచరం



సాక్షి ప్రతినిధి, కడప: వైఎస్సార్ జిల్లాలో 3,05,330 మంది విద్యార్థులు పదవ తరగతి వరకూ విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో 2,41,119 మందిని మాత్రమే అర్హులుగా నిర్ణయించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు మరో17,904 మంది ఉన్నారు. వీరిలో ఏ ఒక్కరికి ఇప్పటి వరకూ ఈ పథకం వర్తింపజేయలేదు. ప్రభుత్వం పథకం అమలు చేయడంలో సాధ్యమైనంత తక్కువ మంది లబ్ధిదారులు ఉండేలా ఎత్తుగడ వేసింది. ఈక్రమంలో 300 యూనిట్లు విద్యుత్ వాడకం, 300 గజాల ఇళ్లు, పట్టణాల్లో 1000 చదరపు అడుగులు ఇంటి స్థలం, ఫోర్ వీల్ వాహనం, మెట్ట భూమి పదెకరాల లోపు ఉండాలంటూ నిబంధనలు పెట్టింది. ఈకారణాలతో అనేక మంది అనర్హులు జాబితాలోకి వెళ్తున్నారు.

ఇంటర్మీడియట్ విద్యార్థులకు దక్కని వైనం....

చంద్రబాబు సర్కార్ అధికారంలోకి రాగానే ప్రకటించిన హామీలు అమలు చేసింటే గత ఏడాది ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా తల్లికి వందనం పథకం వర్తించేది. దాదాపు 16,669 మంది ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. తాజాగా 17,904 మంది ఇంటర్ చదువుతోన్నారు. వారిలో ఏ ఒక్కరికి తల్లికివందనం పథకం అమలు కాలేదు. తాజా నిబంధనల కారణంగా 10వ తరగతి లోపు విద్యార్థులు 64,211 మందికి అందలేదు. అటు ఇంటర్ విద్యార్థులతో కలిపితే 82,115 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలకు నగదు జమ కాకపోవడం విశేషం.

తల్లులను ప్రోత్సహించేందుకు..

విద్యను అభ్యసించాల్సిన వయస్సులో పనులకు వెళ్లడం, అర్థాంతరంగా పిల్లలను పాఠశాల మానిపించడం లాంటివి నిరోధించేందుకు వైఎస్సార్‌సీపీ సర్కార్‌లో అమ్మఒడి పథకం రూపుదిద్దుకుంది. నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల్లో చక్కటి వసతులు కల్పిస్తూ, ఇంగ్లీషు మీడియం విద్యా బోధన అందుబాటులోకి తీసుకొచ్చింది. మరోవైపు పనుల కోసం పిల్లల్ని పాఠశాలకు వెళ్లకుండా అడ్డుకునే చర్యలకు చెక్ పెట్టేందుకు తల్లుల బ్యాంకు అకౌంట్‌కు రూ.13వేల నగదు జమ చేస్తూ మరో రూ.2వేలు పాఠశాల మెయింటెన్స్‌కు వెచ్చించేవారు. ఈక్రమంలో ఎన్నికల ముందు ఎంత మంది పిల్లలు చదువుకుంటే అందరికీ తల్లికి వందనం పేరిట రూ.15వేలు చొప్పున బ్యాంకు అకౌంట్లకు జమ చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడు మాట మార్చి రూ.13వేలు చొప్పున అందిస్తున్నారు. హామీని యథావిధిగా అమలు చేస్తే పదో తరగతిలోపు చదివే పిల్లలకు జిల్లాలో 3,05,330 మందికి అందాల్సి ఉంది. తాజా నిబంధనలతో 2,41,119 మందికి మాత్రమే ఈ పథకం అందుతోంది.

- విద్యుత్ వినియోగాన్ని పరిగణలోకి తీసుకోవడంతో తల్లికి వందనం పథకంలో చాలామంది విద్యార్థులు అనర్హులుగా మారుతున్నారు.గృహ విద్యుత్ వినియోగం 300 యూనిట్లు దాటినా అనర్హత వేటు పడుతుంది.

భూమిలేకపోయినా ఉందని చూపి..



మాది పేద కుటుంబం. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. నాకు ఇద్దరు కుమార్తెలు. ఒకరిది 8, మరొకది 10వ తరగతి పూర్తయింది. ఇద్దరికి తల్లికి వందనం పేరుతో రూ.30వేలు వస్తాయనుకున్నాం.అయితే నా పేరిట,తన భర్త సుంకేసుల పెద్ద రెడ్డయ్య పేరిట సెంటు భూమి లేకపోయినా 13 ఎకరాలు ఉందని చూపి డబ్బులకు ఎగనామం పెట్టారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి పథకం కింద నగదు అందింది. వాస్తవ అర్హతలు పరిశీలించి డబ్బులు అందేలా చూడాలి. - సుంకేసుల ఇమాంబీ, లింగారెడ్డిపల్లి, చింతకొమ్మదిన్నె మండలం

అమ్మ ఒడి అందింది..తల్లికి వందనం ఆగింది

నా కుమార్తె వనిపెంట కస్తూర్బా హైస్కూల్‌లో చదువుతోంది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో క్రమం తప్పకుండా అమ్మ ఒడి పథకం లభించింది. తాజాగా చంద్రబాబు సర్కార్‌లో తల్లికి వందనం పథకానికి అనర్హులుగా ధ్రువీకరిస్తూ లెటర్ అందింది. 10ఎకరాలు మెట్ట పొలం ఉన్నట్లు కారణం చెబుతున్నారు. వాస్తవానికి మాకు 6 ఎకరాల మెట్ట పొలం మాత్రమే ఉంది. అయినప్పటికీ అనర్హుల జాబితాలోకి చేర్చారు. -రాజా, అక్కంపేట,కాశినాయన మండలం

నమ్మించి మోసగించారు



నాకు ఇద్దరు పిల్లలు. కూతురు 9నుంచి 10వ తరగతికి పోతోంది, కుమారుడు 8 నుంచి 9వ తరగతికి పోయాడు. మేము వ్యవసాయ పనులు చేసుకొంటు జీవిస్తున్నాం. గతంలో మాకు అమ్మఒడి వచ్చింది. ఎన్‌టీసీఏ చేయించలేదని తల్లికి వందనం ఆపేశారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తామని చెప్పారు. నమ్మించి మోసగించారు. -పాటూరు సుగుణ, మాధవరం-1 , సిద్దవటం మండలం

గంగమ్మా..కరుణించమ్మా



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

లక్కిరెడ్డిపల్లి: కోరిన కోర్కెలు తీర్చే అనంతపురం గంగమ్మ ఆలయానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గంగమ్మా కరుణించి.. కాపాడవమ్మా.. సకాలంలో వర్షాలు కురిపించు తల్లీ అంటూ భక్తులు వేడుకున్నారు.కొందరు బోనాలు సమర్పించారు. మరికొందరు తలనీలాలు అర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పూజారులు భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో కూంబింగ్

సిద్దవటం: సిద్దవటం రేంజిలోని గొల్లపల్లె బీటులో కూబింగ్ నిర్వహించామని సిద్దవటం రేంజర్ కళావతి తెలిపారు. కడప డీఎఫ్ఓ వినీత్‌కుమార్ ఆదేశాల మేరకు సిద్దవటం ఫారెస్టు రేంజి పరిధిలోని గొల్లపల్లె, ఫారెస్ట్ బీట్లలోని సమస్యాత్మక , అనుమానిత ప్రదేశాల్లో తమ సిబ్బంది ఆదివారం ఎర్రచందనం అక్రమాలు జరగకుండా కూంబింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అటవీ ప్రాంతాల్లోని సమీప గ్రామాల్లో ప్రజలకు ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనబడితే వెంటనే అటవీ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డీఆర్ఓ ఓబులేసు, ఫారెస్టుబీట్ అఫీసర్లు ఆది విశ్వనాథ్, మధు పాల్గొన్నారు.

డయల్ 112 సేవలను సద్వినియోగం చేసుకోండి

ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్



కడప అర్బన్: జిల్లాలోని ప్రజలు పోలీస్ హెల్ప్ లైన్ నంబర్ 112 ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ సూచించారు. రోడ్డు ప్రమాదాలు, న్యూసెన్స్ , కుటుంబ తగాదాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, గొడవలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికల వివరాలను డయల్ 112 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. వెంటనే స్పందించి పట్టణ ప్రాంతాల్లో అయితే బ్లూ కోల్ట్స్, రక్షక్, పోలీస్‌లు 3 నుంచి 4 నిమిషాల వ్యవధిలో, గ్రామీణ ప్రాంతాల్లో కేవలం 6 నుంచి 10 నిమిషాలలోపు ఘటనా స్థలానికి చేరుకుంటారన్నారు. సమస్యను తెలుసుకుని, తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు ఈ 112 హెల్ప్ లైన్ నంబర్ 24/7 కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానమై అందుబాటులో ఉంటుందన్నారు. గతంలో పోలీస్ హెల్ప్ లైన్ నంబర్‌గా ఉన్న డయల్ 100కు బదులు హెల్ప్ లైన్ నంబర్ 112గా ప్రభుత్వం మార్చిందని చెప్పారు.

- ఎల్.హెచ్.ఎం.ఎస్ యాప్ ద్వారా పోలీసు సేవలను ఉపయోగించుకుని ఇళ్లలోని వస్తువులకు రక్షణ కల్పించుకోవాలనిఎస్పీ అన్నారు.. ఇంటికి తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు 8186881100 నంబర్‌కు సమాచారమిస్తే పోలీసులు వచ్చి మీ ఇంటిలో ఎల్.హెచ్.ఎం.ఎస్ కెమెరాలను అమర్చుతారని ఎస్పీ తెలిపారు.

రాజ్యాంగేతర శక్తి!



- ఈనెల 7న శనివారం అర్ధరాత్రి అనంతంపల్లె సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డిపై పుల్లంపేటలో హత్యాయత్నం చోటుచేసుకుంది. అదృష్టవశాత్తు నిందితుల దాడి నుంచి ప్రాణాలు దక్కించుకున్నారు. వివాహానికి వెళ్లిన సుదర్శన్‌రెడ్డి ఇంటికి వస్తారని తెలుసుకొని పోలీసుస్టేషన్‌లో సమీపంలో మాటువేసి ఉన్న దుండగులకు అనూహ్యంగా చిక్కారు. పిడిబాకుతో పొడుస్తుండగా పెనుగులాటలో జారుడు గాయాలు తగిలాయి. సుదర్శన్‌రెడ్డి చావు కేకలు విన్పించడంతో ఇరుగుపొరుగు వారు నిద్రలేచి కేకలు వేయడంతో దుండగులు పారిపోయారు. ఈతతంగం మొత్తం పోలీసు స్టేషన్ ఎదుట చోటుచేసుకుంది.
- ఈనెల 13న శుక్రవారం సాయంత్రం ఓబులవారిపల్లె మండలం తల్లంవారిపల్లెలో భూవివాదంలో వాగ్వాదం చోటుచేసుకుంది. భూముల్లోకి వెళ్లే దారికి అడ్డంగా బీజేపీ నేత రాజగోపాల్‌రెడ్డి ముళ్ల కంచె వేశారు. ఆపై మద్యంమత్తులో రెచ్చిపోయి పరుషపదజాలంతో దూషణలకు దిగారు. దీంతో చలించిపోయిన గ్రామస్తులు ప్రతిఘటించారు. ఆత్మాభిమానంతో రాజగోపాల్‌రెడ్డిపై తిరగబడ్డారు. పరస్పర దాడుల్లో రాజగోపాల్ రెడ్డి గాయాలయ్యాయి.

- అమ్మ అండతో రెచ్చిపోతున్న కూటమి కార్యకర్తలు
- ఆ నియోజకవర్గంలో డమ్మీగా మారిన పోలీసు యంత్రాంగం
- ప్రతి విషయంలో జోక్యం... అమ్మ ఫోన్ వస్తే జడుసుకుంటున్న అధికారులు
- చెప్పింది చెప్పినట్లు ఆచరిస్తేనే విధి నిర్వహణలో కొనసాగింపు
- చట్టం, నిబంధనలంటే ఒప్పుకునేది లేదు ...బదిలీనే బహుమానం

సాక్షి టాస్క్‌ఫోర్స్: అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలో వారంలోపు వేర్వేరుగా చోటుచేసుకున్న రెండు ఘటనల్లో పోలీసుల ట్రీట్‌మెంట్ ఆక్షేపణీయం. ఘర్షణ తలెత్తితే చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో పోలీసు యంత్రాంగం పరస్పర వైరుధ్యాన్ని ప్రదర్శించింది. పుల్లంపేట పోలీసుస్టేషన్‌లోనే మాటువేసి అనంతంపల్లె మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు సుదర్శనరెడ్డిని అంతమొందించాలనే చర్యలకు పాల్పడిన టీడీపీ కార్యకర్తలపై 324 సెక్షన్లపెట్టి స్టేషన్ బెయిల్ ఇచ్చి గౌరవంగా ఇళ్లకు పంపించారు. భూముల్లోకి వెళ్లేందుకు అడ్డంగా ముళ్ల కంచె వేసి, దుర్భాషలాడుతూ వీరంగం చేసిన రాజగోపాల్‌రెడ్డిపై దాడి ఘటనలో నాన్‌బెయిల్‌బుల్ సెక్షన్లతో హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అంతటితో సరిపెట్టక పోలీసుస్టేషన్లు మార్చుతూ చిట్వేల్‌కు తీసుకెళ్లి రాత్రంతా భారీగా కోటింగ్ ఇచ్చారు. ఈ మొత్తం వ్యవహారంలో ప్రధాన భూమిక పోషించింది అక్కడి రాజ్యాంగేతర శక్తి. అమ్మగా పిలువబడే రాజ్యాంగేతర శక్తి స్వయంగా పోలీసు అధికారులకు ఫోన్ చేసి సుదర్శన్‌రెడ్డిపై హత్యాయత్నం కేసులో అసలు ఎఫ్‌ఐఆర్ నమోదు చేయవద్దని పట్టుబట్టింది. కాదు కూడదు అని పోలీసులు బతిమాలి కొట్లాటగా చిత్రీకరించి ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. అదే రాజగోపాల్‌రెడ్డిపై దాడి చేసిన కేసులో అప్పటికప్పుడు నిందితులను పట్టుకురావడం, ఆపై కోటింగ్ ఇవ్వడం, హత్యాయత్నం కేసు నమోదు చేయడం ఒకదాని వెంట ఒకటి క్రమంగా తెరపైకి వచ్చాయి.

మండలానికో ఇన్‌చార్జి...ఫైనల్ తీర్పు అమ్మదే...

ఎన్డీయే అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వేకోడూరు నియోజకవర్గంలో సూపర్ బాస్ చెప్పిందే వేదంగా నడుస్తోంది. ఒకే కుటుంబ సభ్యులు మండలానికి ఒక ఇన్‌చార్జి ఉన్నప్పటికీ ఫైనల్ తీర్పు అమ్మ చెప్పినట్లు చేయాల్సిందే. అమ్మ చెప్పిందంటే అయ్యా చెప్పినా నిరుపయోగమే. అక్కడి ప్రజాప్రతినిధిని కాదని రాజ్యాంగేతర శక్తి మొత్తం వ్యవహారం నడిపిస్తోన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అందుకు అనేక ఉదాహరణలు సైతం నియోజకవర్గ ప్రజలు కథలు కథలుగా చర్చించుకుంటున్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు చట్టం.. నిబంధనలంటే అక్కడి విధుల నుంచి జారుకోవాల్సిందే. అలాంటి దుస్థితి రైల్వేకోడూరులో నియోజకవర్గంలో ఉండిపోయింది. ఆయా మండల ఇన్‌చార్జిలుగా ఉన్న కుటుంబ సభ్యులు అధికారులకు సిఫార్సు చేసినా అమ్మ నుంచి ఫోన్‌కాల్ వచ్చిందంటే అదే ఫైనల్. ఆ తీర్పునకు అనుగుణంగా అధికారుల చర్యలు ఉండిపోవాల్సిందే. చెప్పిన మాట చెప్పినట్లుగా ఆచరించకపోతే వెంటనే ఆ అధికారికి బదిలీ బహుమానంగా దక్కనుంది. అలాంటి పరిస్థితిని ఓ తహసీల్దార్ , మరో ఎస్ఐ ఎదుర్కొన్నారు. బదిలీపై విధుల్లో చేరిన తహసీల్దార్‌కు 9నెలల్లోనే మళ్లీ బదిలీ బహుమానంగా దక్కింది. ఓ ఎస్ఐకి కూడా అదే పరిస్థితి తలెత్తింది. దీంతో అధికారులు రాజ్యాంగేతర శక్తి నుంచి ఫోన్ కాల్ వస్తే గంగిరెద్దులా తలూపాల్సిందే, ఆచరణలో చూపెట్టాల్సిందేనని విశ్లేషకులు సైతం వాపోతున్నారు.



దళారీ వల.. సర్టిఫికెట్లకు వెల

- ధ్రువీకరణ పత్రాల పునఃపరిశీలనలో అవకతవకలు
- రిమ్స్ సదరం శిబిరంలో చేతివాటం
- కొందరు వైద్యులు, ఉద్యోగుల ప్రమేయం
- విలవిలలాడుతున్న దివ్యాంగులు

కడప అర్బన్ : దివ్యాంగుల పింఛన్లలో కోత విధించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందుకోసం వైకల్య శాతం ధ్రువీకరణపై రీవెరిఫికేషన్ (పునఃపరిశీలన) చేపడుతోంది. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సదరం శిబిరాలు నిర్వహించి ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రమైన కడపలో నగర శివారులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్)లో కొన్ని నెలలుగా చేపడుతున్నారు. ఆగస్టు లేదా సెప్టెంబర్‌లోగా ఈ గడువు కూడా ముగియనుంది. తమ ప్రాంతంలోని ఆసుపత్రుల్లో ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్, మానసిక దివ్యాంగులు, పక్షవాతం లాంటి కేటగిరీలలో వైద్యులు లేని పక్షంలో.. రిమ్స్‌కు వస్తున్నారు.


సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ కోసం వచ్చిన దివ్యాంగులు, వారి సహాయకులు

పింఛన్ రద్దు అవుతుందేమోననే భయంతో..

సదరం శిబిరాలకు అర్హులైన దివ్యాంగులతోపాటు కొందరు అనర్హులు కూడా హాజరవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్హులు, అనర్హులు కూడా తమకు పింఛన్లు రద్దు కాకుండా చేసుకోవాలని నానా తంటాలు పడుతున్నారు. నిక్కచ్చిగా వున్న దివ్యాంగులు ఎంతో కష్టపడి తమ కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజల సహకారంతో రిమ్స్‌కు వస్తున్నారు. ఈ క్రమంలో రిమ్స్‌లోని కొందరు చిరుద్యోగులు దళారుల అవతారం ఎత్తారు. వీరిని కొందరు దివ్యాంగులు ఆశ్రయిస్తున్నారు. అర్హులైన వారు తమకు మరల సర్టిఫికెట్ ఇస్తారా? ఇవ్వరా? అనే అనుమానంతో దళారుల మాయలో పడుతున్నారు. మరి కొంత మంది అనర్హులైనప్పటికీ గతంలో ఫ్రెష్‌గా దివ్యాంగుల సర్టిఫికెట్లను తెచ్చుకునేందుకు తమ పరిధిలో నానా తంటాలు పడి ఎలాగోలా సర్టిఫికెట్ సాధించుకున్నారు. తాము సర్టిఫికెట్‌లను పొందినప్పటి నుంచి ప్రస్తుతం వరకు దివ్యాంగుల పెన్షన్ పొందుతూ ఉంటారు. అలాంటి వారిలో చాలా మంది కడప రిమ్స్ ఓపీకి రాగానే చిరుద్యోగులైన దళారులను ఆశ్రయిస్తున్నారు.

ఒక్కొక్కరి నుంచి 25 వేల దాకా వసూలు

తమ ప్రాంతంలోని దివ్యాంగులకు సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్‌లో కొందరు దళారులు.. రిమ్స్‌లోని 'ఫలానా' చిరుద్యోగుల దగ్గరికి వెళితే పని అయిపోతుందని తెలియజేస్తుంటారు. అలా రీ వెరిఫికేషన్‌లో 'సక్సెస్' పొందిన దివ్యాంగుడికి సదరు చిరుద్యోగి తమ ఫోన్ నంబర్‌ను ఇచ్చి.. తమ గ్రామ, మండల పరిధిలోని దివ్యాంగులను తమ దగ్గరికే పంపించాలని చెబుతుంటారు. వారి రెఫరెన్స్‌తో సంబంధిత దివ్యాంగులు మరలా చిరుద్యోగులను ఆశ్రయిస్తుంటారు. ఒక్కో వెరిఫికేషన్ సర్టిఫికెట్ కోసం రూ.15 వేల నుంచి 25 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఈ వ్యవహారంలో ఆ విభాగానికి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న జూనియర్ అసిస్టెంట్, అటెండర్‌తో పాటు కొందరి చిరుద్యోగుల ప్రమేయం ఉన్నట్లు సమాచారం. మరో జూనియర్ అసిస్టెంట్ ప్రమేయం కూడా ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కొందరు డాక్టర్లతో కుమ్మక్కై

ఏదిఏమైనా ఎవరైనా సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌లో జాబితా ప్రదర్శించిన తరువాత ఇంకా కొన్ని విషయాలు వెలుగులోకి రానున్నాయి. ఈ ప్రక్రియలో కొందరు డాక్టర్లతో.. అక్రమార్జనకు అలవాటు పడిన చిరుద్యోగులు కుమ్మక్కై 'రీ వెరిఫికేషన్' దందాను యథేచ్ఛగా నడిపిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. రీ వెరిఫికేషన్‌లో అక్రమార్జన చిరుద్యోగులు తమకు సహాయం చేసే కొందరు వైద్యులు చెప్పిన ఫోన్ పే నంబర్లకు ఎంచక్కా డబ్బులకు వేసేస్తున్నట్లుగా కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరైతే సర్టిఫికెట్ చేద్దామని, మానవతా దృక్పథంతో సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్‌లో వ్యవహరించే వారిని కూడా చిరుద్యోగులు ఇబ్బంది పెడుతున్నారని సమాచారం వచ్చింది.


రిమ్స్‌కు వస్తున్న వృద్ధురాలు


ఓపీ విభాగం వద్ద వేచి ఉన్న దివ్యాంగుడు

సమగ్ర విచారణ

ఈ వ్యవహారంపై ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్యను సాక్షి వివరణ కోరగా.. సమగ్రంగా విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

క్లుప్తంగా

వివాహిత అనుమానాస్పద మృతి


మృతి చెందిన మహాలక్ష్మి

పోరుమామిళ్ల : మండలంలోని దమ్మన్నపల్లె పంచాయతీ సుంకేసులపల్లెలో ఆదివారం ఓ వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. చెముడూరి నరేంద్ర మండలంలోని కాలువకట్టకు చెందిన మహాలక్ష్మి(25)ని ఏడేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. ఆయన తాపీమేస్త్రీగా పని చేస్తుంటాడు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ క్రమంలో భర్తే చంపేసి, ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు చిత్రీకరించాడని మృతురాలి తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు. నిత్యం తాగుతూ తన కూతురిని చిత్రహింసలకు గురి చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర పరారీలో ఉన్నాడు. ఎస్ఐ కొండారెడ్డి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. విచారణ పూర్తయితే పూర్తి వివరాలు తెలుస్తాయి.

ఆత్మహత్యాయత్నం

మదనపల్లె సిటీ : మదనపల్లె పట్టణం శేషమహల్ ఏరియాకు చెందిన సురేష్(39) భార్యతో గొడవపడి మనస్తాపానికి గురై ఆదివారం పురుగుల నివారణ మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

కాంగ్రెస్ నగర అధ్యక్షుడు అఫ్జల్‌ఖాన్ రాజీనామా ఆమోదం

కడప వైఎస్ఆర్ సర్కిల్ : కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు అఫ్జల్‌ఖాన్ రాజీనామాను పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఎట్టకేలకు ఆమోదించారు. ఆయన మార్చి 27న తన రాజీనామా లేఖను పీసీసీ కార్యాలయానికి పంపారు. దీంతో అధికారంగా ఈ నెల 12న రాజీనామాను ఆమోదించినట్లు డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి ఆదివారం ప్రకటించారు.

కాంగ్రెస్ సమావేశానికి గైర్హాజరు

నగరంలోని ఐఎంఎ హాల్‌లో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఈ నెల 12న నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి నగర అధ్యక్షుడు గైర్హాజరయ్యారు. అదే విధంగా డీసీసీ అధ్యక్షురాలు, నగర అధ్యక్షుడి మధ్య పార్టీ కార్యక్రమాల్లో సయోధ్య కుదరడం లేదు. అంతేకాకుండా జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ అధ్యక్షురాలికి వ్యతిరేకంగా వర్గం ఏర్పాటు చేసిన ఇటీవల పలు విమర్శలు చేశారు. ఈ విమర్శలకు సైతం పార్టీ నగర అధ్యక్షుడు సమాధానం ఇవ్వకపోవడం, జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి దూరంగా ఉండటం వంటి సంఘటనలతో రాజీనామాను ఆమోదించినట్లు సమాచారం.

మైదుకూరులో లారీ చోరీ

మైదుకూరు : పార్కింగ్ చేసి ఉన్న తన లారీని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్టు మండలంలోని కేశవాపురం గ్రామానికి చెందిన చాగంరెడ్డి సాంశివారెడ్డి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని వనిపెంట రోడ్డులో ఉన్న జగన్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వద్ద తన సొంత లారీని పార్కింగ్ చేసి ఉంచినట్టు సాంబశివారెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం చూడగా తన లారీ కనిపించలేదని, శనివారం రాత్రి చోరీకి గురై ఉంటుందని తెలిపారు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు పేర్కొన్నారు.

వైఎస్ఆర్‌సీపీ విభాగ కమిటీల నియామకం

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లా అనుబంధ విభాగ కమిటీలను నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. వివరాలిలా ఉన్నాయి.

జిల్లా అంగన్వాడీ విభాగ కమిటీ

జిల్లా ఉపాధ్యక్షులుగా బి.వరలక్ష్మి (బద్వేలు), భాగ్యమ్మ (కడప), కె.శ్రావణి (కమలాపురం), ప్రధాన కార్యదర్శులుగా ఆర్.కృష్ణారెడ్డి (మైదుకూరు), బాలారెడ్డి, గిరిధర్‌రెడ్డి, వి.విజయదుర్గ (కమలాపురం), కార్యదర్శులుగా బి.సుప్రజ (ప్రొద్దుటూరు), కె.కళావతి (బద్వేలు), ఎల్.రామలక్ష్మణ్‌రెడ్డి (కమలాపురం), ఎల్.గంగులయ్య (మైదుకూరు), ఎం.లక్ష్మీదేవి (జమ్మలమడుగు), ఎ.దీప (కడప), టి.పుష్పవతి (ప్రొద్దుటూరు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎ.ఆదిలక్ష్మి, వి.నాగలక్ష్మి (ప్రొద్దుటూరు), ఎం.శ్రీనివాసులు, కె.రాఘవరెడ్డి (బద్వేలు), చింతనంద (జమ్మలమడుగు), వి.శ్రీదేవి, మోక్ష రాణి (కడప), ఆర్.కృష్ణారెడ్డి (మైదుకూరు) నియమితులయ్యారు.

జిల్లా బీసీ విభాగ కమిటీ

జిల్లా ఉపాధ్యక్షులుగా సుంకేసుల బాదుల్లా (కడప), ఎం.గోపినాథ్ (ప్రొద్దుటూరు), ప్రధాన కార్యదర్శులుగా బి.నరసింహులు (కమలాపురం), ఎస్.రవిచంద్ర (కడప), సి.శ్రీరాములు (బద్వేలు), కె.సుదర్శన్ (పులివెందుల), కార్యదర్శులుగా పి.సురేష్ (ప్రొద్దుటూరు), ఎస్.నరసయ్య (కమలాపురం), బి.సుబ్బరాయుడు, టి.దస్తగిరి (మైదుకూరు), వి.లక్ష్మయ్య (కడప), డి.రఘు, ఎ.రవి (జమ్మలమడుగు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎస్.గురుశేఖర్, ఎం.మురళీధర్ (ప్రొద్దుటూరు), బి.మల్లికార్జున, ఎస్.నాగార్జునగౌడ్ (కమలాపురం), దాసరి మహేష్ (మైదుకూరు), శ్రీను, పి.నాగరాజు (కడప), హెచ్.గౌరీనాథ్ (జమ్మలమడుగు), జె.సింగరయ్య, ఎస్.నరసింహారెడ్డి, ఎ.చెన్నయ్య (బద్వేలు), నవీన్ గోల్డ్, సి.రమేష్, కె.గంగాధర్ (పులివెందుల), ఎ.వీరప్రసాద్ (మైదుకూరు)లను నియమించారు.

జిల్లా బూత్ కమిటీ విభాగం

ఉపాధ్యక్షులుగా జి.రవి కిశోర్‌రెడ్డి (ప్రొద్దుటూరు), ఎస్‌కే రఫీ (కడప), ప్రధాన కార్యదర్శులుగా సి.భాస్కర్‌రెడ్డి (జమ్మలమడుగు), రామ్మోహన్‌రెడ్డి (బద్వేలు), పేట నాగరాజు (కడప), పి.పోచిరెడ్డి (జమ్మలమడుగు), పి.శివశంకర్‌రెడ్డి (కమలాపురం), కార్యదర్శులుగా ఎ.వెంకట సురేష్‌బాబు (బద్వేలు), ఎంబీ యోగానందరెడ్డి (ప్రొద్దుటూరు), ఎం.మోహన్ (కడప), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జంగంరెడ్డి, నందకుమార్‌రెడ్డి (కమలాపురం), జవహర్‌రాజ్ (జమ్మలమడుగు), సి.సునీల్‌కుమార్ (పులివెందుల), సి.ఓబులేశు, పి.థామస్ (బద్వేలు), ఎం.ఫక్రుద్దీన్, ఎ.నరేష్‌కుమార్‌రెడ్డి (ప్రొద్దుటూరు), జి.చంద్రశేఖర్‌రెడ్డి (బద్వేలు)లు నియమితులయ్యారు.

జిల్లా క్రిస్టియన్ మైనార్టీ విభాగం

ఉపాధ్యక్షులుగా ఎస్‌బీ ప్రవీణ్‌కుమార్ (పులివెందుల), జి.సునీల్‌కుమార్ (బద్వేలు), ప్రధాన కార్యదర్శులుగా ఎల్.రామాంజనేయరెడ్డి (పులివెందుల), వై.రాజన్న (ప్రొద్దుటూరు), జి.చిట్టిబాబు (కమలాపురం), డి.ఆనందరావు (మైదుకూరు), కె.సుబ్బరాయుడు (జమ్మలమడుగు), కార్యదర్శులుగా ఎండీ అల్ఫోన్స్ (కడప), పి.జయరాజు (జమ్మలమడుగు), ఎల్.ఓబయ్య (బద్వేలు), ఐ.షాలేము (ప్రొద్దుటూరు), ఎస్.హరికృష్ణ (కమలాపురం), జి.జయరాజు (మైదుకూరు), ఎం.రమేష్‌బాబు (ప్రొద్దుటూరు), ఎగ్జిబిక్యూటివ్ మెంబర్లుగా బి.జాన్ శ్రీనివాసులు, ఎం.శ్రీనివాసులు (కడప), బి.అద్రాస్, బి.శ్రీనివాసులురెడ్డి (పులివెందుల), ఎం.రవికుమార్ (జమ్మలమడుగు), ఎడ్వర్డ్ ప్రసాద్, బి.డేవిడ్ సుందర్‌రాజు (బద్వేలు), కె.ఉదయ్‌కుమార్, ఎం.కిరణ్ (ప్రొద్దుటూరు), పి.లక్ష్మయ్య, సి.సురేష్ (కమలాపురం), రాజ్‌కుమార్, జక్రియ, జె.దివాకర్ (మైదుకూరు)లు నియమితులయ్యారు.

జిల్లా సాంస్కృతిక విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా వి.సుబ్బరాయుడు (కడప), వి.లక్ష్మీనారాయణ (ప్రొద్దుటూరు), ప్రధాన కార్యదర్శులుగా సి.ఓబుల్‌రెడ్డి (కమలాపురం), బి.స్వరూప్ (కడప), వై.భాస్కర్‌రెడ్డి (జమ్మలమడుగు), టి.ప్రసాద్ (బద్వేలు), డి.గంగయ్య (పులివెందుల), కార్యదర్శులుగా ప్రతాప్‌యాదవ్ (కమలాపురం), కె.రెడ్డిబాబు (కడప), పి.నరసింహులు (ప్రొద్దుటూరు), కె.శ్రీనివాసులు (బద్వేలు), ఎల్.నాగరాజు (పులివెందుల), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఐ.శంకర్‌రెడ్డి, బి.వెంకట సుబ్బయ్య (కమలాపురం), వి.ఈశ్వర్ ఆచారి, ఎస్.మహేష్‌బాబు, గంగ జలంధర్ (ప్రొద్దుటూరు), డి.వీరనాగయ్య (జమ్మలమడుగు), ఎం.చెంద్రాయుడు, పి.మునెయ్య, వీరగుర్రయ్య (బద్వేలు), ఎం.రామాంజులు (పులివెందుల), బి.సుబ్బారెడ్డి (మైదుకూరు)లు నియమితులయ్యారు.

జిల్లా డాక్టర్ల విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా డాక్టర్ కె.సునీల్‌కుమార్ (ప్రొద్దుటూరు), డాక్టర్ బి.వెంకటేశ్ నాయక్ (పులివెందుల), ప్రధాన కార్యదర్శులుగా బి.కృష్ణార్జునరెడ్డి (కడప), శ్రీనివాసులు (కమలాపురం), పి.సురేంద్రబాబు (పులివెందుల), కార్యదర్శులుగా మురాద్ (కడప), వి.వెంకటరెడ్డి (ప్రొద్దుటూరు), గోపినాథ్ (కమలాపురం), జి.కృష్ణయ్య (పులివెందుల), డాక్టర్ ఎస్.కల్యాణ చక్రవర్తి (బద్వేలు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పెంచలయ్య, చంద్రమౌళి, ఓబుల్‌రెడ్డి (కడప), దాసరి శ్రీను (బద్వేలు), ఆర్.లక్ష్మిరెడ్డి, అశోక్ ప్రొద్దుటూరు), ఎస్.మధు, ఎస్.మున్నా (కమలాపురం), పి.శివమోహన్‌రెడ్డి, బాబా ఫకృద్దీన్, డాక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి, డాక్టర్ రవీంద్రారెడ్డి, డాక్టర్ సాంబశివారెడ్డి, డాక్టర్ వై.సాయిప్రతాప్ (పులివెందుల), కె.విజయభాస్కర్‌రావు (జమ్మలమడుగు), డాక్టర్ సొహైల్‌బాషా, డాక్టర్ ఖలీల్‌బాషా, డాక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ శ్యామూల్ చక్రవర్తి (కడప), డాక్టర్ ఇ.వాసుదేవరెడ్డి, డాక్టర్ కె.వెంకట సుబ్బారెడ్డి, డాక్టర్ ఎం.విష్ణువర్ధన్‌రెడ్డి (బద్వేలు), డాక్టర్ రామ అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ ఎ.విజయభాస్కర్‌రెడ్డి (మైదుకూరు), డాక్టర్ పద్మలత యారాశి, డాక్టర విజయ్, డాక్టర్ పి.ప్రభాకర్‌రెడ్డి (ప్రొద్దుటూరు)లు నియమితులయ్యారు.

జిల్లా ఎంప్లాయిస్, పెన్షనర్ల విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా బి.శ్రీనివాసులు (ప్రొద్దుటూరు), ఫక్రుద్దీన్ (కమలాపురం), ప్రధాన కార్యదర్శులుగా ఇ.నరసింహారెడ్డి (బద్వేలు), పీఎస్ శివశంకర్‌రెడ్డి (పులివెందుల), నాగమునిరెడ్డి, ఎం.జిలానీబాషా(కడప), ఎం.జాసన్ (జమ్మలమడుగు), కార్యదర్శులుగా టి.రాజశేఖర్‌రాజు (ప్రొద్దుటూరు), జి.వెంకట రమణ (బద్వేలు), మల్లారెడ్డి (కమలాపురం), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జి.సురేష్‌కుమార్, బి.రామసుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, కె.విజయభాస్కర్‌రెడ్డి, జి.సురేష్‌రెడ్డి, ఎంవీ రమణ (పులివెందుల), సి.ఆమీర్, జి.సుబ్బారెడ్డి (కమలాపురం), నాగభాస్కర్‌రెడ్డి, పి.సుబ్బరాయుడు (కడప) నియమితులయ్యారు.

జిల్లా మేధావుల ఫోరం కమిటీ

ఉపాధ్యక్షులుగా వి.విష్ణువర్ధన్‌రెడ్డి (పులివెందుల), ఎం.వెంకట సుబ్బారెడ్డి (ప్రొద్దుటూరు), ప్రధాన కార్యదర్శులుగా డి.శ్రీనివాసులురెడ్డి (బద్వేలు), ఎస్ఐఎస్ గౌస్‌పీర్(కడప), నాగిరెడ్డి (కమలాపురం), కార్యదర్శులుగా శ్రీనివాసులురెడ్డి (బద్వేలు), ఎ.కల్యాణ్‌రెడ్డి (పులివెందుల), ఎల్.నితీష్‌కుమార్ రెడ్డి (కడప), ఎస్.నాగేంద్రారెడ్డి (ప్రొద్దుటూరు), కె.కృష్ణారెడ్డి(కమలాపురం), ఎం.వెంకటస్వామిరెడ్డి (జమ్మలమడుగు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జి.రవీంద్రారెడ్డి, ఓ.మాధవరెడ్డి (బద్వేలు), జి.బాల అశ్వర్థరెడ్డి, కె.చిన్న కొండయ్య, పుల్లయ్య (పులివెందుల), సత్యనారాయణశర్మ, టి.వీరసుబ్బారెడ్డి (కడప), ఎ.విజయభాస్కర్‌రెడ్డి, ఎస్.లక్ష్మీనారాయణరెడ్డి (ప్రొద్దుటూరు), పి.లక్ష్మీనారాయణరెడ్డి (కమలాపురం) నియమితులయ్యారు.

మహిళా విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా ఎం.లక్ష్మీదేవి(ప్రొద్దుటూరు), ఎస్.ఈశ్వరమ్మ (బద్వేలు) ప్రధాన కార్యదర్శులుగా అన్నపరెడ్డి రేణమ్మ (జమ్మలమడుగు), ఆర్.లక్ష్మీదేవి (పులివెందుల), పార్వతి (మైదుకూరు), లక్ష్మీదేవి (కమలాపురం), ఎం.సుశీలమ్మ (కడప), కార్యదర్శులుగా యు.రుక్మిణమ్మ (బద్వేలు), నాగమణి (కమలాపురం), వి.శ్రీదేవి (కడప), ఆర్.లక్ష్మి (మైదుకూరు), కె.ధనలక్ష్మి (ప్రొద్దుటూరు), కె.రజని (జమ్మలమడుగు), పి.రమాదేవి (పులివెందుల), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా భాగ్యమ్మ , మేరీ, ఎస్.మోక్ష, జి.మల్లేశ్వరి (కడప), పి.రాజేశ్వరి, కె.భాగ్యలక్ష్మి (మైదుకూరు), కామక్క, కె.అంజనాదేవి (ప్రొద్దుటూరు), జేడీ ఇంద్రాణి, పర్వీన్‌బేగం (జమ్మలమడుగు), టి.చంద్రకళ, ఎం.తులసి (పులివెందుల), రజియా బేగం, అజియా (కమలాపురం), కె.రాజేశ్వరి, బి.వరలక్ష్మి (బద్వేలు)లు నియమితులయ్యారు.

జిల్లా మైనార్టీ విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా ఖాజా హుసేన్ (కమలాపురం), మున్నా (కడప), ప్రధాన కార్యదర్శులుగా ఎస్.మౌలాలి (బద్వేలు), ఎ.మహబూబ్‌బాషా (ప్రొద్దుటూరు), జమీల్ (కడప), షేక్ మహబూబ్‌బాషా (జమ్మలమడుగు), ఎస్.మున్నా (పులివెందుల), కార్యదర్శులుగా సి.అమీర్‌బాషా (మైదుకూరు), డాక్టర్‌మాబు (బద్వేలు), గౌస్ (కమలాపురం), కరీముల్లా, ఖలీల్‌బాషా (జమ్మలమడుగు), ఎస్.ఫరీద్‌బాషా (ప్రొద్దుటూరు), సి.గౌస్‌బాషా (మైదుకూరు), జె.నయీం (కడప), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బి.మహబూబ్ షరీఫ్, ఎ.సుబ్బారెడ్డి (బద్వేలు), హిరామియా, జిలానీ, ఎస్‌కే జిలానీబాషా (కమలాపురం), ఖాదర్‌బాషా, జీఎం షరీఫ్, ఎన్.హుసేన్, కె.అబ్దుల్‌రసూల్ (ప్రొద్దుటూరు), జాకీర్, ఎస్.గౌస్, ఖాదర్‌బాషా (కడప), బి.చిన్నగైబు షావలీ (జమ్మలమడుగు), ఎస్.మహమ్మద్ బాషా, అన్వర్‌బాషా, ఎస్.బాషా (పులివెందుల)లు నియమితులయ్యారు.

జిల్లా మున్సిపల్ విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా ఎస్.ఇస్మాయిల్ (కడప), పి.మునివంశీధర్ (ప్రొద్దుటూరు), ప్రధాన కార్యదర్శులుగా బి.జమాల్‌బాషా (మైదుకూరు), వై.అమర్‌నాథరెడ్డి (జమ్మలమడుగు), వై.వెంకట శివకుమార్ (కమలాపురం), ఎం.రామచంద్రారెడ్డి (పులివెందుల), బి.ప్రతాప్ (బద్వేలు), కార్యదర్శులుగా ఎస్.సురేష్ (మైదుకూరు), బి.గంగాధర్ (జమ్మలమడుగు), ఎం.సత్యం (ప్రొద్దుటూరు), కె.నిరంజన్‌రెడ్డి (పులివెందుల), ఎం.శేషారెడ్డి (కమలాపురం), జి.పోలిరెడ్డి (బద్వేలు), బి.మాబువల్లీ (జమ్మలమడుగు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జి.పట్టాభిరామయ్య, షేక్ మాబుషరీఫ్ (మైదుకూరు), కె.జమ్మిరెడ్డి, ఇ.రామచంద్రయ్య (కడప), బి.ప్రభాకర్‌రెడ్డి, ఎస్.జాఫర్ హుసేన్ (ప్రొద్దుటూరు), జి.గంగులు (పులివెందుల), టి.వెంకట శివయ్య, ఎల్.ఓబుల్‌రెడ్డి (కమలాపురం), బి.లక్ష్మిరెడ్డి, కె.శివకుమార్ (బద్వేలు), జీవీ మురళీకృష్ణ, హెచ్.హసన్‌బాషా, బి.రజాక్ (జమ్మలమడుగు)లు నియమితులయ్యారు.

జిల్లా పంచాయతీరాజ్ విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా రవికుమార్‌రెడ్డి (కమలాపురం), బి.సుబ్బారెడ్డి (మైదుకూరు), ప్రధాన కార్యదర్శులుగా ఎం.సిద్దేశ్వర్‌రెడ్డి (బద్వేలు), కె.శ్రీధర్‌రెడ్డి (పులివెందుల), బి.నీలకంఠారెడ్డి (కమలాపురం), ఎస్.వినయ్ కుమార్‌రెడ్డి (జమ్మలమడుగు) కార్యదర్శులుగా ఎం.గౌతమ్‌రెడ్డి ప్రొద్దుటూరు, ఎస్.రాజశేఖర్‌రెడ్డి (బద్వేలు), రాఘవరెడ్డి (పులివెందుల), రాజగోపాల్‌రెడ్డి (కమలాపురం), పి.శివారెడ్డి (జమ్మలమడుగు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా డి.మునెయ్య, పి.శంకర్‌రెడ్డి (ప్రొద్దుటూరు), ఎ.రామకృష్ణారెడ్డి, జి.నరసింహులు (బద్వేలు), మునీంద్ర, మునేష్, జి.మహేశ్వర్‌రెడ్డి (పులివెందుల), హుసేన్, నరసింహులు, వి.నానిరెడ్డి (కమలాపురం), పి.నాగార్జున, ఇ.శ్రావణ్‌కుమార్ (జమ్మలమడుగు), సి.సుబ్బారెడ్డి, కె.చంద్ర ఓబుల్‌రెడ్డి (మైదుకూరు)లు నియమితులయ్యారు.

జిల్లా ప్రచార విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా జి.వెంకటేశ్ (ప్రొద్దుటూరు), సుధాకర్‌రెడ్డి (కడప), ప్రధాన కార్యదర్శులుగా సి.సురేష్‌యాదవ్ (కమలాపురం), కె.అవినాష్‌రెడ్డి (కడప), ఇ.సుధాకర్‌రెడ్డి (జమ్మలమడుగు), బి.భారతి (పులివెందుల), సుబ్బారెడ్డి (మైదుకూరు), కార్యదర్శులుగా బి.నరసింహారెడ్డి (బద్వేలు), షేక్ షబ్బీర్ (ప్రొద్దుటూరు), కె.మురళీమోహన్‌రెడ్డి (కమలాపురం), ఎస్ఎండీ సలీవుల్లా హుసేన్ (కడప), డి.శ్రీనివాసులురెడ్డి (పులివెందుల), సి.గోవర్ధన్‌రెడ్డి (జమ్మలమడుగు), బి.నాగేంద్ర (మైదుకూరు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పి.అనిల్‌కుమార్, జి.మస్తాన్, కె.దామోదర్‌రెడ్డి (బద్వేలు), అయ్యవారురెడ్డి, బి.గౌస్ నూర్(ప్రొద్దుటూరు), రామకృష్ణారెడ్డి, రెడ్డిశేఖర్ (కమలాపురం), అల్లాబకష్, షేక్ నజీర్‌బాషా (కడప), షేక్ అబ్దుల్ అమీన్, ఎస్.రవికుమార్ (పులివెందుల), డి.రవికుమార్‌రెడ్డి (జమ్మలమడుగు), బి.సుబ్బారెడ్డి, బి.నాగేంద్ర, ఎం.రాజశేఖర్‌రెడ్డి (మైదుకూరు)లు నియమితులయ్యారు. వీటితోపాటు ఇంకా పలు విభాగాల కార్యవర్గం నియమించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

SERIVCES

BOREWELLS

■ బోర్ పాయింట్ చూడబడును. జై గురుదత్త K.V రమణ M.Sc geologist భూగర్భ జల పరిశోధన సెల్ : 6302328007.

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, MANDIA UMADEVI W/o MANDIA CHANDRAMOULI (Old Name), R/o D.No.1/131-D,Agraharam,Kurnoothala(V),Lakkireddy palli(M),Annamayya(DT), A.P., have changed my name as MANDLA UMADEVI W/o MANDIA CHANDRAMOULI (New Name)

WANTED

■ హరూన్ ఆటోమోటివ్ త్రీ వీలర్ షో రూమ్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మరియు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. బద్వేల్ సంప్ర:9440280831,9608654564

■ WANTED TEACHERS :- కడప పట్టణంలో ప్రముఖ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు 8వ తరగతి నుండి 10 తరగతి వరకు Telugu, Hindi, English, Social, I.I.T. foundation Chemistry బోధించుటకు అర్హత అనుభవం కలిగిన ఉపాధ్యాయులు మరియు హాస్టల్ వార్డెన్లు , సెక్యూరిటీ గార్డ్స్, ఉదయం సాయంత్రం వేళ యందు స్టడీ అవర్స్ నిర్వహించుటకు ట్యూటర్స్ కావలెను. Cont:92328076 89, 9849794289.

■ Wanted System Operator Cum Clerk.Salary Rs.12000/-.Contact: 9632939643

■ ప్రముఖ MNC కంపెని ఆఫీస్‌లో వర్క్ చేయుటకు అనుభవం గల స్త్రీ / పురుషులు కావలెను. అర్హత 10th - డిగ్రీ జీతం 20 వేలు నుంచి. Ph: 99084 29239

■ Wanted Principal, Maths, English,Social. Free Accommodation. Con: 8639096944, 8142660770

■ కష్టపడే వారు.VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా,నర్సులు,వంటవారు,RMP&డాక్టర్స్ కావలెను. జీ. 15వేలు- 40 వేలు.ఫ్రీరూం+భోజనం.HYD.Ph:7993583999

■ త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను చంటిపిల్లలను చూసుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ :18K. Ph: 8520980099, 8520874499

గమనిక

సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409

అరుదైన యోగ రామాలయం


పెద్దపుత్తలోని యోగ రామాలయం


ఆలయంలోని మూలమూర్తులు

- పెద్దపుత్తలో విశిష్ట మూలమూర్తులు
- యోగా ముద్రలో సీతారాములు
- చోళుల నిర్మాణంగా పరిశోధన


హనుమంతుడి విగ్రహం

కడప కల్చరల్ : కడప జిల్లాలో విశిష్టమైన రామాలయం ఉంది. వల్లూరు మండలం పెద్దపుత్త గ్రామంలో యోగ రామాలయంగా ప్రసిద్ధి చెందింది. అత్యంత పురాతనమైనదిగా భావిస్తున్న ఈ ఆలయానికి దాదాపు 600 ఏళ్ల చరిత్ర ఉన్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడు జిల్లాను పాలించిన చోళులు ఈ ఆలయాన్ని నిర్మించారని తెలుస్తోంది. ఇందులో మిగతా ఆలయాల్లో లాగా సీతారాములు నిలుచొని ఆశీర్వదించే భంగిమలో కనిపించడం లేదు. కేవలం యోగ ముద్రలో మూర్తులు కనిపిస్తున్నారు. ప్రతి రామాలయంలో సీతారాములు నిలుచొని ఆశీర్వదిస్తున్న భంగిమలో మూలమూర్తులు ఉంటాయి. కానీ మన జిల్లాలోని ఈ రామాలయంలో రాముడు, సీతమ్మ యోగ ముద్రలో కూర్చొని ఉన్న మూలమూర్తులను చూడవచ్చు. ఇలాంటి విశిష్టత గల ఆలయం ఇదొక్కటే అని పరిశోధకులు చెబుతున్నారు. ఈ నెల 21న ప్రపంచ యోగ దినోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో యోగ ముద్రలో ఉన్న శ్రీరామచంద్రస్వామి గురించి ప్రత్యేక కథనం.

పరిశోధకుల పరిశోధన

పెద్దపుత్తలోని రామాలయంలో శ్రీరాముని ధనుర్బాణాలు లేవు. రాముడు పద్మాసనంలో యోగ ముద్రలో కనిపిస్తుండటం విశేషం. రాముడి కుడి చేతి బొటన వేలు, చూపుడు వేలు కలిపి ఉంచిన చిన్ముద్రలో కనిపిస్తారు. భూమి స్పర్శ ముద్రతో భూమిని నేలను తగులుతున్నట్లుగా ఉంది. రాముడే కాక సీతమ్మ కూడా రాముడికి ఎడమవైపున కూర్చొన్న భంగిమలో మనం చూడవచ్చు. చేతిలోని పద్మాన్ని ధరించి ఉండటం కనిపిస్తుంది. లక్ష్మణుడు మాత్రం ధనుర్బాణాలతో శ్రీరామునికి కుడి వైపు నిలుచొని ఉన్నారు. ఈ ఆలయంలో ఆంజనేయులు కూడా తన ప్రత్యేకత చాటుకున్నారు. ఆయన శ్రీరాముని విగ్రహానికి ఎదురుగా యోగ ముద్రలో చేతిలో తాళ పత్రాలతో కనిపిస్తారు. ఇలాంటి విగ్రహాలు తమిళనాడులోని జలదుర్గ ప్రాంతంలో ఉన్నట్లు పరిశోధకుల సమాచారం. అనంతపురంలోని శింగనమల రామాలయంలో కూడా దాదాపు ఇవే పోలికలు గల విగ్రహాలు ఉన్నట్లు యోగి వేమన విశ్వ విద్యాలయ పరిశోధకులు తెలుపుతున్నారు. ఆ బృందం సభ్యులందరూ ఈ ఆలయంతోపాటు పెద్దపుత్తలోని యోగ రామాలయాన్ని పరిశీలించారు. మూల విరాట్లను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత తమిళనాడులోని అనంతపురంలో కూడా ఇలాంటి విగ్రహాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై పరిశోధనలు కొనసాగితే మరిన్ని వివరాలు తెలుస్తాయని పరిశోధకులు పేర్కొంటున్నారు. ఇలాంటి పురాతన ఆలయాలు, విశిష్టత గల దేవతామూర్తుల విగ్రహాలు, శాసనాలు తదితర వారసత్వ సంపద కూడా వెలుగు చూసే అవకాశం ఉందని తెలుస్తోంది.

పురాణాల్లో..

రాముడు సీతమ్మ యోగ ముద్రలో ఉన్నట్లు కనిపించే దృశ్యాలను అధ్యాత్మ రామాయణంలో చూడవచ్చు. శ్రీరాముడు హనుమంతునికి తారక మంత్ర బ్రహ్మోపదేశం చేశారు. ఈ ఘట్టం ఆధారంగా పెద్దపుత్త యోగ రామాయణంలో మూల మూర్తులను రూపొందించి ఉండవచ్చని పరిశోధకులు తెలుపుతున్నారు. విశిష్టత గల ఈ రామాలయంలోని మూల మూర్తులను కాపాడుకోవాల్సిన అవసరం జిల్లా వాసులపై ఉంది.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు


బ్రహ్మంగారిమఠం : గాయపడిన లక్షుమయ్య

బ్రహ్మంగారిమఠం : ఉమ్మడి వైఎస్సార్ కడప జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు గాయాల పాలయ్యారు. బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని బి.మఠం – మిట్టమానుపల్లె రోడ్డులో ఈశ్వరీదేవి గృహ సమీపాన స్కూటర్ ప్రమాదంలో బి.మఠంకు చెందిన లక్షుమయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. మైదుకూరు మండలం అక్కులాయపల్లెకు చెందిన లక్షుమయ్య గతంలో ఈశ్వరీదేవి మఠంలో కొంత కాలం అటెండర్‌గా పని చేశాడు. మఠంలో నివాసం ఉంటున్నాడు. ఆయన అక్కులాయపల్లెకు వెళ్లి టీవీఎస్ మోపెడ్ మోటార్ సైకిల్‌పై తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. స్కూటర్‌ను ఏదైనా వాహనం ఢీకొట్టిందా లేక కింద పడి ప్రమాదానికి గురయ్యాడా తెలియాల్సి ఉంది. బాధితుడిని 108 వాహనంలో ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు.


ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొని..

లక్కిరెడ్డిపల్లి : మండలంలోని కుర్నూతల గ్రామం అగ్రహారం వద్ద ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కుర్నూతుల గ్రామం డియ్యాలవాండ్లపల్లికి చెందిన జై భరత్‌రెడ్డి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా.. అగ్రహారం వద్ద ఎదురుగా వస్తున్న కొయ్యల ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో జై భరత్ రెడ్డితోపాటు ఆటోలో ప్రయాణిస్తున్న నాగయ్య అనే వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. బాధితులను వెంటనే లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తర్వాత మెరుగైన వైద్యం కోసం రాయచోటిలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో వారిని తిరుపతికి తరలించినట్లు బంధువులు తెలిపారు. లక్కిరెడ్డిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


లక్కిరెడ్డిపల్లి : ప్రమాదానికి గురైన జై భరత్‌రెడ్డి

హామీలపై ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలి

- వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు

రాయచోటి : ముఖ్యమంత్రి చంద్రబాబు దుష్టపాలనకు ముకుతాడు వేయాలని వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని సీఎం చంద్రబాబును, కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాలని పేర్కొన్నారు. ఆదివారం రాయచోటిలోని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సీఎం చంద్రబాబు ఏడాది పాలనపై పుస్తకాన్ని విడుదల చేశారు. జగన్ అంటే నమ్మకం, చంద్రబాబు అంటే మోసం పేరుతో వైఎస్ఆర్‌సీపీ పుస్తకాన్ని మదనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్ అహ్మద్, రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషాలతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.